# ఏకోన్నత దేవాదిదేవుడు
# (The Shema)

ఆది యందు సృజింపబడిన సృష్టి చాలగంభీరమైనది.[1] బైబిలులోని మొదటి 5 కాండములు మోషేచే వ్రాయబడినవి. అవి హీబ్రూభాషలో వ్రాయబడెను. స్వభావ సిద్ధముగా చెప్పవలసినదేమనగా మొదటి కాండము అనగా ఆదికాండమును హీబ్రూ భాషలో "సెఫర్ మాసే బెరిషిత్ (Sefer Maaseh Bereshith) దీని అర్ధమేమనగా దేవుడు సృజించిన సృష్టిని వెల్లడి పరిచే గ్రంథము. సృష్టికర్త అద్వితీయదేవుడు, ఏకైక దేవుడు, ఆయన తప్ప వేరే నామము గల దేవుళ్లు లేరు.[2] ఈ విషయమును గూర్చి వాదన గాని అనుమానముగాని లేదు. ఆ సృష్టారంభము నుండి దేవుని వాక్యమునకు తావులేక చోటు అందబడుచుండెను గాని ద్విభాషణకు చోటులేదు అనగా దేవుని వాక్యమును అందించువారు లేరు. ప్రవచన ప్రచారకులును లేరు గాని దేవునితోనున్న పరిశుద్ధులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింప బడినవారై దేవుని మూలముగ పలికిరి.[3]

దేవుని శక్తిని బట్టి అనేక నామముల ద్వారా పిలువబడునట్లు బైబిలు గ్రంథము చెప్పుచున్నది. "ఎలోహిమ్" అను నామముతో పిలువబడుచున్నది. ఆ నామమునకు అర్థము బహుశక్తిగల వాడని! కలిగియున్నదేదియు, ఆయనలేకుండ కలుగలేదు.[4] అసలైన హిబ్రూవాచక గ్రంథమును బట్టి 'ఎలోహిమ్' (Elohim) అను నామమునకు అనేక నానార్థములు గలవు. హీబ్రూ భాషలో ఎలోహిమ్ అను నామము తరచుగా వాడబడును. ఆ నామము దేవుని బహుశక్తిని సూచించుచున్నది. అదేగాకుండ నిత్యరాజ్యమునకు దారి యనియు, ఆయన సృష్టియందు సృజించిన ప్రతిదానిలో తన అనంతశక్తిని చూపించుచున్న దనియు తన స్వరూపములో ఒక నరుని నిర్మించి నందున ఆయన మహిమను వర్ణించలేని దాయెనని నిరూపించుచున్నది.[5] ఆదికాండము 5:2, లో స్వచ్ఛముగా వివరింపబడినదేమనిన దేవుడు పురుషుని, స్త్రీని సృష్టించెను. వారిని ఆశీర్వదించి నరునికి 'ఆదాము' అని పేరు పెట్టెను. వారి మొదటి జీవితము పరిశుద్ధ జీవితము, దేవునిని అంటిపెట్టుకొని యుండేవారు. తరువాత సైతాను చెప్పిన మాటకు లోబడిపోయినారు. అప్పటి నుండి వారి స్వభావము మారిపోయినది.[6] (అప్పటి నుండి మనుష్యుని ద్వారా మరణమేర్పడెను. మొదటి ఆదాము జీవించు ప్రాణి, రెండవ అనగా కడపటి ఆదాము జీవింపజేయు ఆత్మ ఆయెను) ఎలోహిమ్ అద్వితీయ శక్తిమంతుడైనను, ఆయన దేవాది దేవుడు, ఆయన తప్ప మరియొక దేవుడు లేడు. ఆయన ఒక్కడే రక్షకుడు, ఆయనకు సాటియైన దేవుడెవరును లేరు. ఆకాశమందును క్రిందనున్న భూమియందును యెహోవాయే దేవుడని మనము కూడ తెలిసికొనవలెను.[7] ఈ లోకమునకు రక్షకుడైన యెహోవ తండ్రికి జాతిమతముగాని ఎట్టి ప్రభుత్వ నాయకుడు లేరు గాని సమస్తమును ప్రకటించువాడను నేనే అని ప్రభువు అనుచున్నారు. ఆ దేవుని నామములో నుండి వచ్చిన ఆ యేసు ప్రభువే ప్రతిజాతి కొరకు, ప్రతి మానవుని కొరకు (రంగునియమము లేదు) ప్రతి మత విశ్వాసి కొరకు ఆయన మరణమొందెను.[8] ఆయనను సత్యముతో, ఆత్మతో ఆరాధించు వారిని వీడను అని చెప్పుచున్నాడు. దేవుని కుడివైపున కూర్చుండి విజ్ఞాపన చేయువాడు.[9].

## షెమా (The Shema)

ఓ! ఇశ్రాయేలు! విను! మన ప్రభువైన యెహోవా! ఏకైక దేవుడు.[10] హెబ్రీ భాషలో షెమా అనగా అద్వితీయ దేవుడు, యెహోవా తండ్రి, విడనాడని దేవుడు. ప్రభువు ఒక్కడే, నీ పూర్ణహృదయముతో ఆయనను సేవింపవలెను. ఆయనయందు విధేయత కలిగియుండ వలెను. దేవుని చేతితో వ్రాసిన ఆయన ఆజ్ఞలకు పునాదివేసిన ఆయన ప్రజ్ఞకు ప్రధాన మైనది. ఓ! ఇశ్రాయేలూ! వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడు (Torah is the Shema)[11] మన పొరుగువారిని కూడ మనము ప్రేమించాలి. ఈ ఆజ్ఞలను ఇశ్రా యేలీయులకిచ్చెను.[12] పైన చెప్పబడిన విషయములు క్రొత్త నిబంధనలో స్థిరపరచబడినవి.[13] ఇశ్రాయేలీయులకు అనుగ్రహించిన నిబంధనలన్నియు క్రొత్త నిబంధనలో క్రీస్తు సంబంధులైన వారికందరికి చెందును. ఈ క్రొత్త నిబంధనను గూర్చి అనేక పర్యాయములు పాత నిబంధనలో ముందే ప్రకటింపబడెను. అదేదనిన క్రొత్త నిబంధనలో క్రీస్తు సంబంధులైనవారు పాత నిబంధనలోని అబ్రాహాము యొక్క సంతానమై వాగ్దానము ప్రకారము ప్రభువు బిడ్డలై యున్నారు. వీరందరు అద్వితీయ దేవుడైన యెహోవా ద్వారా రక్షణ పొందినవారు.[14] ఇది, ముందు చెప్పబడునట్లు తండ్రి కుమార పరిశుద్ధాత్మ ద్వారా పాతనిబంధన కార్యములన్నియు పాత నిబంధన నుండి క్రొత్త నిబంధనలోనికి కొనసాగబడుచున్నవి.[15] మొట్టమొదటి ఇశ్రాయేలీయులు దేవుడిచ్చిన నిబంధనత్రోసివుచ్చినారు. దేవుడు మరల ఇశ్రాయేలీయులకు, భూమ్యాకాశములయందు నివసించువారికిని మరియొక్క నిబంధనను, అనగా అది నూతనమైనదని శ్రేష్టమైన నిబంధనను ఏర్పరచెను. ఇదంతయు అబ్రాహామును బలము గల గొప్ప జనముగా చేసి అతని సమస్త జనములు ఆశీర్వదింపబడుటకు చేసిన వాగ్దానము. మరల ప్రభువు ఈ విధముగా వెల్లడించుచున్నారు. ఇదిగో నేను ఇశ్రాయేలీయులతోను, యూదా వారితోను క్రొత్త నిబంధన చేయుదినములు వచ్చుచున్నవి. ఇదే యెహోవా వాక్కు. వారి మనస్సులలో నా ధర్మవిధి నుంచెదను వారి హృదయములపై దానిని వ్రాసెదను. నేను వారికి దేవుడనై యుందును వారు నా ప్రజలై యుందురు. ఈ నిబంధనను నా ఆత్మ ద్వారా ప్రకటించుచున్నాను.[16] యేసుప్రభువు ఇట్లు చెప్పుచున్నారు. నన్ను ప్రేమించువారు తప్పక నా మాట గైకొందురు. అప్పుడు నాతండ్రి వానిని ప్రేమించును. మేము వాని యొద్దకు వచ్చి వానియొద్ద నివాసము చేతుము.[17]

నూతన నిబంధనలోనున్న అపోస్తలుడైన యాకోబు "షెమా" తన ఒప్పందములో నుంచుకొని, ఓ! ఇశ్రాయేలూ! మనదేవుడైన యెహోవా అద్వితీయదైవమేగాక, ఒక్కడే దేవుడు.[18] నీ పూర్ణహృదయముతో, నీ పూర్ణశక్తితో ఆయనను నమ్మినట్లయితే, దయ్యములు సహితము ఆయన సత్యదేవుడని గ్రహించిభయపడివణకిపోవును.[19] యేసుప్రభువు సమరయస్త్రీతో ఇట్లనెను "అమ్మా! రక్షణ యూదులలో నుండియు కలుగుచున్నది. దేవుడు ఆత్మ స్వరూపి. ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించవలెను.[20] ఎవరును, ఎప్పుడైనను దేవుని చూడలేదు. తండ్రిరొమ్మున నున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరచెను.[21] యోబు, పౌలు, తిమోతి మొదలైన వారు చెప్పుచున్నదేమనగా, సమీపమున నుండి పోయినను కనబడదు. ఆయన అదృశ్య దేవుడు, సకల సృష్టికి ఆదిసంభూతుడు, ఆత్మస్వరూపి (మోషే వంటి ప్రవక్తలు చూచి యుండవచ్చును).[22] పాతనిబంధన ప్రకారము, మోషే, ప్రవకర్తలు అనేకసార్లు దేవునిని చూచియుండవచ్చును. శరీరధారియై, లోక రక్షకుడుగా మెస్సీయ అనునామమున సంపూర్ణ సిద్ధిపొంది, దేవుని నిజస్వరూపమును దాల్చి తనకు విధేయులైనవారి కందరికి నిత్యరక్షణకు కారకుడాయెను.[23] తండ్రికుమార పరిశుద్ధాత్మ ఒకేదేవునికి చెందినవారు.

1. ఆది కాండము 1వ అధ్యా; 2. నెహెమ్యా 9:6, కీర్త 102:24-25, యెషయా 37:16, యోహాను 1:1-3, ఎఫెసి 3:9, కొలస్సీ 1:16-17, హెబ్రీ 1:10; 3. 2 పేతురు 1:20-21; 4. యోహాను 1:3, హెబ్రీ 2:10, 3:4, ప్రకటన 4:11; 5. ఆది 1:26; 6. 1కొరింథి 15:21-22, 45-49; 7. ద్వితి 4:35,-39, 1 సామూ 2:2, 2 సామూ 7:22, 1 రాజులు 8:60, 1 దినవృ 17:20, యెషయా 45:5-6, 14-15, 18, 21-22, 46:9-10, యోవేలు 2:27; 8. యెషయా 43:11-12, 1 తిమోతి 1:1, 2:3, తీతు 1:3,2:10; 9. యెషయా 43:3, 49:26, రోమా 5:6,8, 8:34, 14:9, 1 కొరింథి 15:3, 1థెస్స 5:9-10; 10. ద్వితి 6:4, ఎఫెస్సీ 4:5; 11. మార్కు 12:29; 12. ద్వితి 6:4; 13. మార్కు 12:29; 14. గలతి 3:29; 15. ఆది 12:3, 18:18, నిర్గమ 32:10, యిర్మియా 31:31-34; 16. యిర్మియా 31:31,33, 2 కొరింథి 6:16; 17. యోహాను 14:23, ప్రకటన 3:20; 18. ద్వితి 6:4; 19. యాకోబు 2:19; 20. యోహాను 4:23-24, ఫిలిప్పి 3:3; 21. యోహాను 1:18, నిర్గమ 33:20-23; 22. యోబు 9:11, 23:8-9, కొలసి 1:15, 1 తిమోతి 1:17, హెబ్రీ 11:27; 23. ఆది 14:18-20, 16:1-33, 28:12-15, నిర్గమ 3:14, కీర్త 110:4, దానియేలు 3:24-25, హెబ్రీ 5:6,10, 6:20, 7:1-21;

మెల్కిసెదకు యొక్క క్రమము చొప్పున నిత్య రక్షణకు కారకుడైనయేసు ప్రభుద్వారా చెప్పనలవిగాని అద్భుతములు, అనేక ఆత్మలను రక్షించుట, మహిమతో కూడిన కార్యములు అయన బోధనలు బైబిలు ద్వారా నేర్చుకొనవచ్చును. ఇవన్నియు సాక్షాత్తుగా అనేక మంది దృష్టించినారు. ఆయనను గూర్చి వందలాది ప్రవచనములు నిరూపింపబడినవి. ముందగానే మెస్సీయ గూర్చి పాతనిబందన వెలిబుచ్చినది. ఆత్మలను సంపాదించే సిద్ధాంతములు అనేకము పేర్కొనబడినవి ('టోనీఆలమొ' గారి పుస్తకమునందు 73-80 పేజీలలో) పాత, క్రొత్త రెండు నిబంధనలలో నుండి తీయబడిన 333 ప్రవచనములు, మెస్సీయచేసిన అద్భుత కార్యములు, మెస్సీయ గూర్చి వివరించును.[24] దేవుని మహిమతో ఆవరింపబడిన మెస్సీయ శరీరధారియై లోకమునందు అనగా భూమిపై నున్న మనుష్యులను ఆదరించుటకు వచ్చినను, అయన ఈవిధముగ భూలోకమునకు వెలుగువలె ప్రకాశించుచున్న ప్రవచనములు చెప్పబడినను, చీకటితోగూడిన లోకము గ్రహింపకుండెను.[25] సాతాను పాము వేషమును ధరించి, వెలుగు ధూతవలె వేషము ధరించుకొని వచ్చెను. గాని వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.[26] ఆయన సశరీరుడుగా, రక్షకుడుగా, వెలుగగా దేవుని కుమారునిగా మెస్సీయ అనునామముతో లోకమునకేతెంచెను.[27]

అధునిక విజ్ఞాన శాస్త్ర రహస్య భావములన్నియు ఆదికాండము మొదటి అధ్యాయములో వివరింపబడెను. ఆయన అద్వితీయుడైన దేవుడు, ఆయన గంభీరశక్తి పరిశుద్ధాత్మతో కూడినది, భూమ్యాకాశములను సృష్టించి, ఆయన పరిశుద్ధాత్మ శక్తితో, ఆయన సృష్టిఅంతటిలోను, ప్రకృతిపై, మానవులపై, జంతువులపై, పక్షులపై, జలచరములపై, వెలుగు నిచ్చు జ్యోతులపై సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు, జీవముతో కూడిన ప్రతి జీవికి మరణము ప్రాపింతును. గనుక మృత్యువుపైనను దేవునికే అధికారము. అదేగాకుండ నిత్యరాజ్యముపై అయన ప్రభావము మెండు.[28] ఆయన పరిశుద్ధాత్మశక్తి. ఆయిన సృజించిన సృష్టి యావత్తుపై కుమ్మరింపడియున్నది. సమస్తము సృష్టించిన దేవుడు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? ఎప్పటికైనను నరకమును తప్పించుటకు నిత్యరాజ్యమవసరము. గనుక ప్రతి వారు ఆయనను పూర్ణ మనస్సుతోనమ్మిపరిశుద్ధాత్మ పూర్ణులైయుండాలి.[29] ఆయన యందు నమ్మిక ముంచువారు దేవుని పిల్లలగుటకు అధికారమియ్యబడెను.

దేవుడు చేసిన అద్భుతములు అనేకమైనప్పటికిని, పరిశుద్ధగ్రంథముల బట్టి పునాదుల వలె వేయబడిన ప్రాముఖ్య మూడు కార్యతంత్రాంగములు లేక ప్రాయశ్చిత్తార్థ స్థితిగతులు, ఒనరించుకొన్నారు. ఇప్పుడు చెప్పదగిన కార్యావేత్తలు ఎవరనగా, సృష్టికి మూల పురుషుడైన అద్వితీయ తండ్రియెహోవా, విమోచనకర్తయైన మెస్సీయ, ప్రవాహమువలె చెప్పలేనంత శక్తితో నిండియున్న పరిశుద్ధాత్మశక్తి.

## సృష్టికర్తయైన దేవుడు

ఆదియందు దేవుడు (వేరొక దేవుళ్లను కాదు)[30] భూమ్యాకాశములను సృజించెను ఒక్క దినము నందు జరిపింపలేదు. ఆరు (6) దినములలో పూర్తి చేసెను. అనగా ఒకరాత్రి, ఒక పగలు కలిసి ఒక దినముగ పరిగణింపజేసెను (ఒక దినము (24గంటలు).[31] ఒక రోజు ఒక వెయ్యి సంవత్సరములు, ఇంకా ఎక్కువ అన్నట్లు చేయగలడు గాని దేవుడు, రాత్రి పగలు కలిసి ఒకదినము, అలాగే 2వ దినము, 3వ దినము, 4వ దినము, 5వ దినము, 6వ దినము. ఈ విధముగ ప్రజలకు అనుకూలముగ నుండునట్లు దేవుడు ఒక పద్ధతి ప్రకారము అనగా రాత్రి పగలు కలిసి ఒక దినముగాచేసెను. అనాడు మహాఘనత వహించిన దేవుడు చేసిన దినక్రమమే జరుగుచున్నది. దీనినే 'భిన్నమతావలంబనము' (Heresy) అందురు. 'సమయసూత్రమ'ని కూడ చెప్పుదురు.[32] దేవునికంటె దీనిపై మనదృష్టి నిలిపినట్లయితే దేవుని యందుండే విశ్వాసము ఒకానొకప్పుడు తొలగిపోవును గాని సృష్టించినదేవుడు మనలను సజీవ పాత్రలుగాచేసి, అన్నియు మనమేలు కొరకే చేసి యున్నాడు. ఆయన మానవాళిని స్వస్థపరచుట, రక్షించుట, అన్ని రకముల పనులలో తనకృపచే తోడ్పడుట మొదలగునవన్నియు ఆయనమాటచే జరిగినవి. ఇంక నూతనమైన వానిని కూడ జరిగించును

ఎఱ్ఱ సముద్రమును విడిపొమ్మని ఆజ్ఞాపింపగానే విడిపోయెను.[33] (మోషే సముద్రపు వైపు చేయిచాపగా యెహోవా ఆరాత్రిఅంతయు బలమైన తూర్పుగాలిచేత సముద్రమును తొలగించి ఆరిననేలను చేయగా ఇశ్రాయేలీయులు చక్కగా నడిచిపోయిరి) 'లాజరూ' బయటికిరమ్మని బిగ్గరగా యేసుప్రభువు చెప్పగా! చనిపోయిన లాజరు సమాధి నుండిలేచి నడచుకొంటూ ప్రభువు దగ్గరకు వచ్చెను.[34]

'ఏలోహీమ్' (దేవుడు) అంతటను ఆవరించుదేవుడు.[35] దేవుడు పరలోకమందును భూమ్యాకాశముల యందంతట నుండు వాడు. పరిశుద్ధాత్మతండ్రి శరీరధారులతోను నివసించియుండువాడు. యేసుప్రభువుతో మొదలిడిన నూతనబంధన విశ్వాసులు, క్రొత్త నిబంధనలతో కూడిన ఇశ్రాయేలీయులు, క్రీస్తు నామము ధరించిన క్రైస్తవుల యందును దేవుడు నివసించును. ఎవరైతే మెస్సీయను సంపూర్ణముగ ఆత్మతో అంగీకరించినారో మరియు ఆయన ఆజ్ఞల ప్రకారము నడచిన వారితో నుండును (చివరికి ఇశ్రాయేలీయులు కూడ పరిశుద్ధాత్మతో ఆయనను సేవింపక, ఆయన ఆజ్ఞలకు లోబడక ఆయన నిబంధనలకు కట్టుబడి లేకుండయున్నవారు నిజమైన ఇశ్రాయేలీయులుకారు) దేవుడు వారిని సహకరించడు.[36] మెస్సీయ అను నామముగల యేసుప్రభువు "నేనే మార్గమును, నేనే సత్యమును, నేనే జీవమునునై యున్నానని చెప్పెను".[37] "నీ మాటలలో నీవు నీతిమంతుడవుగా తీర్చబడునట్లు, నీవు వ్యాజ్యేమాడునప్పుడు గెలుచునట్లు అని వ్రాయబడిన ప్రకారము ప్రతి మనుష్యుడు అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక తీరడు".[38] దేవుడు తన సంకల్పము నిశ్చలమైనదని, తాను అబద్ధమాడని నిశ్చలమైన సంగతులనుబట్టి, శరణాగతులమైన మనకు బలమైన ధైర్యము కలుగునట్లు ప్రమాణము చేసి వాగ్దానమును దృఢపరచెను. పరలోక మహిమలో ఆసీనుడైన వానికి అబద్ధము, మరణము, పాపమునకు దూరస్థుడు.[39]

మన యెహోవా అద్వితీయుడైన దేవుడు, ఆయన ఒక్కడే దేవుడు. భూమ్యాకాశములను అందున్న సమస్తమును సృజించిన వాడాయెనే! మన పోలికలోనరుని చేయుదమని ఆయన ఏ దేవునిని సంప్రదించుటగాని, మాట్లాడుటగాని జరుగలేదు. ఎందు వలన? ఆయన తప్ప వేరొక దేవుడెందునులేడు.[40] ఆయన తనలో దాగియున్న ముగ్గురు మూర్తులతో సంప్రదించెను. ఆ ముగ్గురు ఎవరు? తండ్రి కుమార పరిశుద్ధాత్మ! (తండ్రి యెహోవా తండ్రి -'సృష్టికర్త, యేసుక్రీస్తు' - కుమారునిగా లోకరక్షకుడిగా పంపెను - 3వ రూపము పరిశుద్ధాత్మ ఆదరణకర్తగా వచ్చెను) ఈ ముగ్గురును కలిసి ఒకే దేవుడైన యెహోవా తండ్రి.[41]

పూర్వకాలమందు నానా సమయములందు, నానా విధములుగా ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు, ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను.[42] ఫిలిప్పు తండ్రిని మాకు కనుపరచమని యేసుప్రభుని అడిగినప్పుడు తండ్రియందు నేనును, నాయందు తండ్రి నివసించుచు తనక్రియలను చేయుచున్నాడని మీకు తెలియదా![43] దేవుడు తన ఆత్మ ద్వారా, తన కుమారుడైన మెస్సీయ ద్వారా తన్ను అడుగు వారికి అనుగ్రహించును, వారే ఆయన చిత్తానుసారులు.[44] అంతేకాక క్రీస్తు నందు ముందుగా నిర్ణయించిన మనము తన మహిమకు కీర్తి కలుగజేయ వలెనని దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమును బట్టి మనలను ఆయనయందు స్వాస్థ్యముగా ఏర్పరచుకొని, సమస్తమును మనమేలుకొరకుచేసి గొప్ప దేవుడని యేసు నామము ద్వారా ఋజువుపరచుకొనుచుండెను. మానవమేలు కొరకు ప్రతిక్రియను మంచి పద్ధతులలో అమర్చి మనకనుగ్రహించెను.

మానవుని సృష్టించిన తరువాత, నిత్యజీవము నిచ్చు పరిశుద్ధదేవుడు మానవుల రక్షణను గురించి గుర్తుచేసికొని తనకుమారుడైన మెస్సీయను భూమిపైకిపంపెను. అది చాల అవసరమని తలంచెను.[45] దేవుడు తన స్వరూపములో ఆదామును పుట్టించి, యెహోవా దేవుడు సృష్టించిన యావత్తును ఆదామునకు అప్పగించెను గాని సాతాను తినవద్దన్న పండ్ల ద్వారా ఆదాము అవ్వలను మోసగించెను. సాతానుచే మోసగించక ముందు, మానవునికి

**24.** 333 ప్రవచనములు గల "మెస్సయా" అను పుస్తకములో 73-80 పుటలు చదవటం ద్వారా రెండు నిబంధనలలో మెస్సయాను గూర్చిన దైవత్వమును అధికముగా తెలుసుకొనగలరు, ఈ పుస్తకం టోనీ అలమోగారు రచించినారు; **25.** యెషయా 53:1-2, యోహాను 1:5; **26.** ఆది 3:1-5, 2 కోరింథి 11:14; **27.** యోహాను 1:4 1 తిమోతి 3:16; **28.** 1 సామూ 2:8, నెహెమ్యా 9:6, యోబు 9:4-10, 26:7-12, 28:23-27, 38:4-38, కీర్త 8:3, 19:1; **29.** ఆది 2:7, సంఖ్యా 16:22,27:16, కీర్త 21:4, 121:8, యెషయా 25:8, మత్తయి 19:16-17, లూకా 20:36, యోహాను 1:12, 11:25, 14:6, అపో 16:31; **30.** ఆది 1:1; **31.** ఆది 1:5; **32.** ఆది 1:5,8,13,19,23,31; **33.** నిర్గమ 14:21-22; **34.** యోహాను 11:43-44, మత్తయి 4:24, 8:13,16, 12:15,22, 15:30-31, 19:2 మార్కు 1:34, 5:28-29, లూకా 6:19, 8:47; **35.** యిర్మియా 23:23-24; **36.** 1 యోహాను 2:4; **37.** యోహాను 14:6; **38.** రోమా 3:4; **39.** కొలస్సి 1:16, హెబ్రి 6:18, ప్రకటన 4:11; **40.** ఆది 1:26; **41.** 1 యోహాను 5:7; **42.** హెబ్రి 1:1-2; **43.** యోహాను 14:10; **44.** ఎఫెసి 1:11; **45.** మత్తయి 9:6, 12:8, 40, 16:13;

వృద్ధత్వముండదు, భాధ, మరణము, మోసము, అవినీతి ఇవన్నియు లేకుండ చేసెదనని దేవుడు చెప్పెనుగాని వారు సాతానునకు లొంగిపోయి, పాపములో పడి న్యాయవిరుద్ధ పనులకు లొంగిపోయెను. హద్దుమీరిన పనులకు దారితీసిరి.[46] ఆదియందే దేవునికి తన్ను తాను ఒకానొక దినమున మనుష్య కుమారునిగా ఈ లోకంలో మానవునికి బయలుపరచుకొనవలెనని తెలియును [47]

అనేకులు మనుష్య కుమారుడెవరు? తండ్రిఎవరు! అని కనుగొనుటకు ప్రయత్నించెదరు. ఆయనవలె నటించుటకు ప్రయత్నముచేసెదరు.[48] మెస్సీయ పుట్టుటకును, చనిపోవుటకు ప్రత్యేక ఏర్పాట్లు, తండ్రియైన యెహోవాచేత నియమింపబడెను. దేవుని ఆజ్ఞప్రకారమే మనుష్య కుమారుడు లోకమునకు ఏతెంచెను. సిలువ వేయబడెను.[50] తిరిగి పునురుద్ధానుడై తిరిగిలేచెను. ఇవన్నియు దేవుని చిత్త ప్రకారము జరిగెను.[51] ఆరోహణుడై పరలోకరాజ్యమునకు చేరెను.[52] ఆయన ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, అనేకదూతల సమూహముతోను ఆకాశమండల మేఘములపై తిరిగివచ్చును.[53] అనేకమంది అబద్ధ ప్రవక్తలు, ఇతర మతములవారు, ప్రభుత్వాధికారులు (ఇహలోకమునకు చెందిన వారు) ప్రజలు అన్యదేవతల తట్టు తిరిగి నిజమైనదేవునిని చూచుటకు సమయమియ్యరు. తండ్రికుమార పరిశుద్ధాత్మ జరిగించుచున్న క్రియలను చూచియు, గ్రహింపలేరు.

సృష్టారంభములో మెస్సీయ మనుజావతారములోలేడు. లోకములో పాపక్రియ లెక్కువగుచున్నప్పుడు యెహోవా తండ్రి యేసు ప్రభువును ప్రజారక్షణ కొరకు పంపెను. పాపక్రియల దశారంభములో అంతము కూడ సమీపించునని ఎవరికి తెలియును?[54] కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీయందు పుట్టి, మనము దత్త పుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను. ఆ కుమారుడే దేవుని స్వరూపము నుండి పుట్టిన మెస్సీయ![55] అబ్రాహామును ఆశీర్వదించిన వాడును, మృతులను సజీవులుగ చేయువాడు అయిన తండ్రి మన రక్షకుని అనగాయేసు ప్రభువును 4000 సం॥ల క్రిందట పుట్టించెను [56]. సృష్టారంభము నుండి జరుగుచున్న ప్రతిక్రియను జ్ఞాపకముతో పరిశీలించి తమ జీవితయాత్రను పరిశుద్ధముగా సాగించుకొనవలెనని యెహోవా తండ్రి ఆజ్ఞను ఇచ్చుచున్నాడు.[57]

దేవుడు (మానవుని) నరుని తన స్వరూపములో సృష్టించెను.[58] సృష్టింపబడనేరని దేవుడు మానవునిగ జీవించుటకు, తన కొరకుతానే, తన స్వరూపములో శరీరధారిగా రూపింపబడెను.[59] అందును బట్టి ఆయన ఇశ్రాయేలీయులకు మరియు లోకములో ఉన్న ప్రతివారికి రక్షకుడుగా మరియు విమోచకుడుగా వారి పక్ష్యముగా నుండుటకు ఈ దినమే చివరి తరుణము.

మరణము ఆదాము నుండి మోషే వరకు ఏలుచునేయున్నది. ఆదాము దేవుని స్వరూపమే గాని ఆదాము వలన పాపము కలిగెను. అందుచేత మరణము మొదలిడెను.[60] ఆదాము దేవాది దేవుని మాట వినక అవిధేయత చూపించి మరణమునకు దారి తీసినాడు గాని దేవుడు యేసుప్రభువును తనకుమారునిగా మనుష్యరక్షణకొరకు భూలోకమునకు పంపినందున ఆయనవలన అందరు బ్రదికింపబడుచున్నారు. ఆదాము మొదటి మనుష్యుడు, జీవించు ప్రాణి ఆయెను, కడపటి ఆదాము (క్రీస్తు) జీవింపజేయు ఆత్మఆయెను.

ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుడైయుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను.[61] సమస్తమును ఆయన మూలముగా కలిగెను. వాక్యము అనుపదమునకు దేవుని యొక్క ఉద్దేశము, ఆలోచన, పద్ధతి, దేవుని యొక్క తలంపులు, ఉద్దేశ్యములు ఆయనయందే ఉన్నవి, ఆయన నుండి వచ్చినవే! సమస్తము ఆయన మూలముగా కలిగెను. కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు.[62] భూమ్యాకాశములను ఆయనే కలుగజేసెను.[63] గనుక ఆయన నోటిమాటచే అంతయు కలిగెను.

ఆలాగుననే దేవుడు పరలోకము సృజించెను. ఆయనవలననే నేలను తయారుచేసి భూమిగా మార్చెను. "నేనే దేవుడను" నేను తప్ప వేరొక దేవుడు లేడు.[64] నేనే సృష్టి నంతను ఏదియు విడువక చేసితిని. నావలననే ఎంతవరకు వ్యాపించాలో అంతవరకు భూమి వ్యాపించినది.[65] పరలోకమును వ్యాపించెను. నేను తప్ప ఏ దేవుడును లేడు, ఎవ్వరును లేరని వక్కాణించి చెప్పుచున్నాను.[66] "నేనే ఉండు వాడను నైయున్నాను"[67] అందరికి పరలోకపు తండ్రి ఒక్కడే! ఆ ఒక్క దేవుడే మనలను సృజింపలేదా![68]

## విమోచకుడైన దేవుని కుమారుడు మెస్సీయ

ధర్మశాస్త్ర ప్రకారము సమస్త వస్తువులు రక్తముచేత శుద్ధిచేయబడుననియు, రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదనియు లేఖనము చెప్పుచున్నదిగదా![69] లేఖనము మనదేవుడే! రక్తము దేహమునకు ప్రాణము, ప్రవక్తలు ప్రవచించునట్లు, బలిపీఠముపై చిందించిన రక్తము ప్రజలనిమిత్తము ప్రాయశ్చిత్తము చేయునట్లు దేవుడు అనుగ్రహించెను. ప్రవక్తల ప్రవచనములు బలిపీఠముపై రక్తమును చేధించుటకు బదులుగా, పరిశుద్ధాత్మ ద్వారా కన్యయైన మరియకు జన్మించిన శరీరధారుడైన యేసుప్రభువును మనలో నివసింపజేసి కొనుటకు దేవుడు ఆయనను ఈ లోకములో పుట్టించెను.[70] ఆయన రక్తము ద్వారానే, ప్రాయశ్చిత్తమునకు విమోచన దాయకమని ప్రవక్తల ప్రవచనాలు క్రొత్త నిబంధనలో యేసు ప్రభువు జన్మతో మొదలిడినది. పరిశుద్ధుడైన పౌలు ఈ విధముగా చెప్పుచున్నాడు, "యెహోవా తండ్రి అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడైన దేవుడు, ఆయన స్వరూపములో మనలను రక్షించుటకు తనకుమారుని పంపెను. ఆయన కనబడని దేవుడు."[71] దేవుడు లోకములో ఆయన కుమారుని ద్వారా భూమికి తన సంకల్పము ద్వారా పునాది వేసెను.[72] యెషయాప్రవక్త కొన్ని వేల సంవత్సరముల క్రిందట ప్రవచించిన ప్రవచనమేదనగా, ఇదిగో! ఒక కన్యక గర్భము ధరించి కుమారుని కనును. ఆయనకు "ఇమ్మానుయేలను" పేరు పెట్టుదురు" (ఇమ్మానుయేలనగా దేవుడు మనకు తోడైయున్నాడని యర్థము)[73] అదేగాకుండ లోకరక్షకుడుగా పుట్టినవాడు ఆశ్చర్యకరుడు, అద్భుతకరుడు, శక్తిసంపన్నుడు, నిత్యజీవి, రాజాధిరాజు, ప్రభువుల ప్రభువు, సమాధానకర్త![74] తల్లియైన మరియకు, తండ్రియైన యోసేపుకు గబ్రియేలు దూత ప్రత్యక్షమై, ఆ కుమారునికి యేసు అను పేరు పెట్టమని చెప్పువరకు ఎవరికిని ముందుగా వెల్లడి చేయలేదు.[75] అప్పటివరకు దేవుడు తన్ను తాను యెహోవా అని సంభోధింపబడెను. ఆయన తన్నుతాను **"యెహోవాయీరే"** అని సంభోధించెను, అనగా 'యెహోవా చూచుకొనును'[76] మనవలె శరీరధారియై, మనయందుండి తానే మనను చూచుకొనును. **'స్వస్థపరచు యెహోవా'**[77] క్రీస్తు మనలను పడిపోయిన పాపము స్వభావము నుండి స్వస్థపరచి దేవుని ఆత్మీయత, పరిశుద్ధత, నీతి మరియు నిత్యస్వభావమునకు మార్చును. "యెహోవానిస్సీ' ' అనగా యెహోవా ధ్వజము (జెండా)[78] దేవుని అంగీకరించుట ద్వారా మనము లోకమునకు ఆయన ఒక్కడే నిజమైన దేవుడని నిరూపించుట, యెహోవా సమాధానకర్త సమాధాన కర్తయైన దేవుడు[79] మన పాపముల నొప్పుకొని,

**46.** 1 యోహాను 3:4; **47.** మత్తయి 17:9,22,19:28, మార్కు 14:62, లూకా 19:10; **48.** మత్తయి 24:4-5; **49.** దానియేలు 9:24-26; **50.** మత్తయి 26:1-2, 27:35; **51.** లూకా 9:22, 13:32, 18:31-33, 24:7, 46; **52.** అపో 1:9; **53.** మత్తయి 24:30-31, 25-31, మార్కు 13:26-27; **54.** యెషయా 46:9-10; **55.** గలతి 4:4; **56.** రోమా 4:17; **57.** యెషయా 46:9-10; **58.** ఆది 1:27; **59.** యోహాను 14:9, హెబ్రి 1:2-3; **60.** రోమా 5:14, 1 కొరింథి 15:22, 45; **61.** యోహాను 1:2; **62.** యోహాను 1:3; **63.** హెబ్రి 11:3; **64.** యెషయా 45:18; **65.** యెషయా 44:24; **66.** యెషయా 44:8; **67.** ద్వితి 32:39; **68.** మలాకి 2:10; **69.** హెబ్రి 9:22, లేవి 17:11; **70.** యోహాను 1:14; **71.** కొలస్సీ 1:13-15; **72.** ప్రకటన 13:8; **73.** యెషయా 7:14, మత్తయి 1:23; **74.** యెషయా 9:6; **75.** మత్తయి 1:19-21, లూకా 1:30-31; **76.** ఆది 22:14; **77.** నిర్గమ 15:26; **78.** నిర్గమ 17: 15; **79.** న్యాయా 6:24, ఎఫెస్సీ 2:14;

విడిచిపెట్టి దేవుని కుమారుని[80] యేసయ్యను మనమంగీకరించినప్పుడు దేవుడు మనకు తన సమాధానాన్ని అనుగ్రహించును. యెహోవా నా కాపరి కాపరియైన దేవుడు[81] వాక్యము ద్వారా మనలను కాపాడి, నడిపించి, ఉపదేశించుట ద్వారా తనొక్కడే సత్యదేవుడని నిరూపించుకొనును, యెహోవా నీతిమంతుడు యెహోవాయే మన నీతి[83] మన పడిపోయిన స్వభావములో నీతిలేదు కావున మనము సత్య రూపియైన దేవుడు ఒక్కడే నీతిమంతుడు ఆయనంగీకరించుట ద్వారానే మనము ఆ నీతిని పొందగలము.

**యెహోవా షామా = యెహోవా ఉండు స్థలము** ని చెప్పుకొనుట ఎంత గొప్ప - ఎంత మనోహరం.[84] మనము ఆయన యందు విశ్వాసముగలవారమైతే మెస్సీయ మనలను వీడక ఆయన పరిశుద్ధాత్మచేత జీవింపజే యును. యెహోవా సర్వాధికారి, క్రొత్త నిబంధన ప్రకారము ఇశ్రాయేలీయులను విడిచి పెట్టక తన పరిశుద్ధాత్మచే నడిపించుచున్నాడు. మనము ఆయనయందు విశ్వాసము కలిగియున్న యెడల ఆయన మనలో నుండును.[85] ఆయన మన హృదయమనే తలుపు తట్టిన యెడల, వెంటనె తెరచి ఆయనను చేర్చుకొనవలెను. దావీదు పట్టణమందు నేడు రక్షకుడు పుట్టియున్నాడు. ఆయనే ప్రభువైన క్రీస్తు, మనలను రక్షించుటకు పుట్టియున్నాడని గబ్రియేలు దూత ప్రకటించెను.[86]

పాత నిబంధన అంతటి ప్రకారము ఒకే దేవుడు. ఆ దేవునిని ప్రభువా! అని పిలిచేవారు. ఆయేక దేవుడే సృష్టికర్త.[87] ఆ ప్రభువైన దేవుడు యేసు ప్రభువు ఆయనే సృష్టికర్త.[88] ఎందుచేతననిన ఇద్దరు కలిసి ఏకైక దేవుడు. ఆ ప్రభువైన దేవుడు "నేనే ఆయనని"[89] చెప్పుచున్నాడు. స్పష్టముగా తనకుతానే, "నేను నేనే యెహోవాను".[90] ఆ ఒకే దేవుడే లోకరక్షకుడు అయియున్నాడు.[91] మరల యేసు ప్రభువులోను ఆదేవుడే ఉండి రక్షకుడైయున్నాడు.[92] చిరకాలము ఆయనే పరిపాలనను సాగించువాడని ప్రకటించు చున్నాడు.[93] యేసు ప్రభువు కూడ నిత్యపాలకుడని స్పష్టపరచుచుండెను, దేవుడైన యెహోవా ఆయనే ఇశ్రాయేలీయులకు రాజని కూడ గట్టిగా చెప్పుచుండెను.[95] యేసు ప్రభువులో నున్న ఆ యెహోవా తండ్రే ఇశ్రాయేలీయులకు రాజుగా నుండెను.[96] ఒక్కడే దేవుడైయున్న యెహోవా! కడపటివాడను, మొదటివాడను నేనైయున్నానని చెప్పుచుండెను.[97] ఆయనే భూమ్యాకాశమునంతటను సృష్టించిన సర్వశక్తిమంతుడను అని చెప్పుచున్నాడు. అల్ఫాయు, ఓమెగాయు నేనే వర్తమాన, భూత, భవిష్యత్ కాలములో నుండు వాడను నేనే అని దేవుడు చెప్పుచున్నాడు.[98] అబ్రాహామునకు చెప్పుచున్నాడు. సర్వాధికారియైన దేవుడు, ఇద్దరి మధ్య నిబంధనను ఏర్పరచబడెను.[99] యెహోవాకున్న శక్తిని యేసు ప్రభున కూడ కలిగియున్నది. ఇద్దరు ఒక్కటే.[100] (ఇద్దరి మధ్యను నిబంధనను ఏర్పరచెను) "ఒకేఒక దేవుడున్నాడు ఆయనే యెహోవా తండ్రి"[101] "పౌలునకు దర్శనమందు దేవుడు కనబడినప్పుడు, పెద్ద శబ్దముతో ప్రభువా! ఎవరు మీరు? అని అడుగుట మొదలు పెట్టగా, నీవు హింసించుచున్న దేవుడను, యేసుప్రభువును గ్రహించుకొనండి" ఎవరికైనను ముండ్లపై నడచుట ఎంతో కష్టము. యేసుప్రభువు ఎన్ని కష్టములున్నను తప్పించు దేవుడు.[102]

అనుమానమనే నీడలో (ఛాయలో) నున్న వారందరికి పాతనిబంధన యెహోవా తండ్రికి సంబంధమైనదనియు, క్రొత్త నిబంధన యేసు ప్రభునకు సంబంధమైనది అని తలంచెదరు. అదికాదు! దేవుడైన యెహోవా, యేసుప్రభువు వేరు వేరు దేవుళ్లు కారు. నేను శారీరాత్మతో జన్మించినను నేను యెహోవా తండ్రిలోనివాడనే! నన్ను చూచినవారు యెహోవా తండ్రిని చూచినట్లే! ఫిలిప్పు- - ప్రభువా! తండ్రిని చూపించమని అడిగినప్పుడు యేసు, నేనే మార్గమును, సత్యమును, జీవమునైయున్నాను. నా ద్వారానే తప్ప తండ్రి యొద్దకు ఎవడును రాడు, తండ్రి యందు నేనును, నా యందు తండ్రియు ఉన్నామని నమ్ముడి.[103] తండ్రి నేను ఒక్కటే గాని ఇద్దరము కాదు.[104] యేసు ప్రభువు దేవాలయమందు, నిలువకుడి, చేరిన వారందరికి గట్టిగా వక్కాణించి మేమిద్దరము ఏకాత్మలమేగాని వేరు, వేరు గాదు. యెహోవా తండ్రిని నన్నును ఒక్కటికాదు అని మీరు అర్ధము చేసికొనకపోతే, మీ పాపములలో పడి చనిపోవుదురు. (ఏలయనగా మనకు శిశువు పుట్టును మనకు కుమారుడు అనుగ్రహింపబడును. ఆయన భుజము మీద రాజ్యభారముండును, ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడు నిత్యుడగు తండ్రి, సమాధానకర్త యగు అధిపతి. మనుష్య కుమారుడు పైకెత్తబడునప్పుడు నేనే ఆయనని తెలిసికొందురు. "ఇమ్మానుయేలని పేరు తండ్రి నాకిచ్చెను.[105]) [106]

యొర్దాను నదిలో యోహాను చేత యేసుప్రభువు బాప్తిస్మము తీసికొనుచుండగా "ఈయన నా ప్రియ కుమారుడు ఈయన యందు నేను ఆనందించుచున్నానని ఆకాశము నుండి ఒక శబ్దము వినబడెను.[107] ఈ విషయమును మీరు శ్రద్ధగా పరీక్షించి గ్రహించుకొనండి. నేను ఎవరియందున్నాను? నేను ఎవరిలోనుండ ఆనందించుచున్నాను! ఎవరి వలన కాదు? దీని అర్ధమేమనిన "క్రీస్తు యందు దేవుడుండెను" ప్రపంచమంతయు ఈ విషయమును గూర్చి గ్రహింపవలెను.[108]

స్తెఫను ధర్మశాస్త్ర విధులను బోధించుచున్నప్పుడు ప్రధాన యాజకులు యూదులు మొదలైనవారు స్తెఫనును చంప సిద్ధమైనప్పుడు అతడు పరిశుద్ధాత్మలో నిండుకొనినవాడై ఆకాశము వైపు తేరిచూచి యేసు ప్రభువు తండ్రి కుడి పార్శ్వమున కూర్చుండి యుండుట చూచుచున్నాను అని చెప్పెను.[109] తండ్రి, కుమార పరిశుద్ధాత్మ ఒక్కడేనని ఈ గుర్తే చాలును. యేసు 11 మంది శిష్యుల నొద్దకు వచ్చి పరలోకమందును, భూమి మీదను నాకు సర్వాధికారమియ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే ఆజ్ఞలనిచ్చితినో వాటినిగైకొనమని బోధించుడి. పరలోకమందును, భూమిపైనను నాకు అధికారమియ్యబడెను.[110].

పౌలు చెప్పుచున్నదేమనగా యూదులకేమి గ్రీసుదేశస్థులకేమి అందరికి క్రీస్తు, దేవుని శక్తియును, జ్ఞానమునైయున్నాడు.[111] యెహోవా తండ్రి "నాహస్తము భూమి పునాది వేసెను. నాకుడి చెయ్యి ఆకాశ వైశాల్యములను వ్యాపింపజేసెను. నేను పిలువగా అవన్నియు నిలిచిపోవును" అని యనుచున్నాడు.[112] కుడి చెయ్యి అనే పదము శక్తిని, అధికారమును సూచిస్తున్నట్టు మన మిక్కడ గమనిస్తున్నాము. దరిద్రుని ప్రాణమును విమర్శకు లోపరచు వారి చేతిలో నుండి అతనిని రక్షించుటకై యెహోవా అతని ప్రక్కను నిలుచుచున్నాడు.[113] ఆత్మ విషయమై దీనులైన వీరు ధన్యులు పరలోక రాజ్యము వారిది.[114] మోషే కుడిచేతి వైపున మహిమగల తన బాహువును పోనిచ్చిన వాడేడి; ఇశ్రాయేలీయులను తన కుడి చేతివైపు నుండి మార్గమేర్పరచి అగాధ జలములలో నడిపించినదెవరు? యెహోవా తండ్రి యేగదా![115] "సదాకాలము యెహోవా యందు నా గురి నిలుపుచున్నాను. ఆయన నా కుడి పార్శ్వమందున్నాడు. గనుక నేను కదల్చబడను" అని దావీదు చెప్పుచున్నాడు.[116]

ఈ విధముగ ఒక ప్రశ్న అడుగవచ్చును (Godhead = divinity, eternal Power) దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది. యేసులో ఉన్నట్లయితే, యెహోవా తండ్రి, యేసు ప్రభువు కలిపి ఒకే దేవుడు. బైబిలు ఉన్నది ఉన్నట్లుగా ఈ విధముగా నిజపరిస్థితిని వెల్లడి పరచుచున్నది. అద్వితీయ దేవుడైన యెహోవా తండ్రి సంపూర్ణత అంతయు యేసు ప్రభువులో నున్నది. పూర్ణ, శక్తి దేవుని ఆధిక్యత, ప్రభావము అన్నియు యేసుప్రభువు కలిగి. యుండుట బట్టి సమస్త

80. సామె 28:13; 81. కీర్త 23:1; 82. యోహాను 1:1; 83. యిర్మియా 23:6; 84. యెహెజ్కేలు 48:35; 85. ప్రకటన 3:20; 86. లూకా 2:11; 87. యెషయా 42:5; 88. యోహాను 1:3, 10; 89. యెషయా 43:10; 90. యోహాను 8:24; 91. యెషయా 43:10-11; 92. తీతు 1:4; 93. కీర్త 146:10; 94. లూకా 1:33; 95. యెషయా 43:15; 96. మత్తయి 27:37; 97. యెషయా 44:6; 98. ప్రకటన 1:8; 99. ఆది 17:1; 100. ప్రకటన 1:8; 101. ఎఫెస్సి 4:5; 102. అపో 9:5; 103. యోహాను 14:9-11; 104. యోహాను 10:30, 105. యెషయా 9:6; 106. యెహాను 8:24, 27; 107. మత్తయి 3:17; 108. 2 కొరింథి 5:19; 109. అపో 7:55; 110. మత్తయి 28:18; 111. 1 కొరింథి 1:24; 112. యెషయా 48: 13; 113. కీర్త 109:31; 114. మత్తయి 5:3; 115. యెషయా 63:12; 116. కీర్త 16:8;

ప్రధానులకును అధికారులకును శిరస్సై యున్నాడు.[117] ఆయన (క్రీస్తు)రోగులను స్వస్థపరచెను, దయ్యములను వెళ్లగొట్టెను, చనిపోయినవారిని లేపెను, సముద్రము నిమ్మళింపచేసెను. పాపములను క్షమించెను, ప్రార్థనలను విని జవాబులు ఇచ్చెను. మరణమును జయించి పునరుత్థానుడైన దేవుడు యేసుప్రభువు! నరక బాధల నుండి తప్పించువాడు, సమాధుల నుండి లేపినాడు, సాతాను శక్తులు అనగా దయ్యములు పట్టిన వారిని వదిలించెను.[118] తండ్రి శక్తి లేనిది నా స్వంత శక్తితో నేనేమియు చేయజాలను.[119] దేవుడు యేసుప్రభువులో నివసించుచుండినందున అనేక అద్భుత కార్యములు చేసెను, ఇదంతయు చూడగా దేవుని శక్తిని మించినదేదియు లేదు. ఇదంతయు దైవత్వగాథ.[120] ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను. ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పు పొందెను. దేవదూతలకు కనపడెను. రక్షకుడని జనములలో ప్రకటింవబడెను. లోకమందు నమ్మబడెను. ఆరోహణుడై తేజోమయుడయ్యెను.[121]

## దేవుడు పరిశుద్ధాత్మ శక్తిని కుమ్మరించుట

దేవుని నిత్యరాజ్యము ననుగ్రహించ పరిశుద్ధాత్మ శక్తి సమస్త జ్ఞానమునకు మించినవి. సమస్తమును ఆయన చేతిలో సృష్టించెను. సకల దేవతలకంటె మహానీయుడు. ఆకాశములు మహాకాశములు ఆయనను పట్టజాలవు నా నడకను, నా పడకను పరిశీలించు దేవుడు, చీకటిని వెలుగుగా జేసిన దేవుడు, మాట నాలుకకు రాకముందే ఆయనకు తెలియును.[122] దేవునియందున్న విశ్వాసమును బట్టి ఆయన మన హృదయములలో ఉంటున్నారు. ఆయన రక్షకుడని అంగీకరించినందున ఆయన పరిశుద్ధాత్మను యేసుక్రీస్తు వారిని బట్టి మనపై కుమ్మరించుచుండెను.[123] ఆయన పునరుత్థానము వలన మనలను అనాథులుగ విడిచిపెట్టక పరిశుద్ధాత్మను మనకు ఆదరణకర్తగా నుంచెను. పునరుత్థానుడై తండ్రి కుడి పార్శ్వమున కూర్చుండి మన కొరకు విజ్ఞాపన చేయుచుండెను. పరిశుద్ధాత్మ ఎన్నడు దేవుని నుండి వీడదు. ఆయనలోనే యుండి తన బిడ్డలపై నుంచును.[124] యేసు ప్రభువు జననమునకై మరియ పరిశుద్ధాత్మ వలన గర్భము ధరించెను.[125] పరిశుద్ధాత్మ కుమారునికి తండ్రి అనుటకు సత్యమె సాక్షి, దేవుడైన యెహోవా తండ్రి, పరిశుద్ధాత్మ కుమారుడైన యేసుప్రభువునకు తండ్రులుగా అయినారు. ఒక కుమారునికే ఇద్దరు తండ్రులుగా నుండుట అసంభవము, దేవునిలో, కుమారునిలో ఒకే పరిశుద్ధాత్మ, శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కటే![126] ("ఒక్క ఆత్మయందే పానము చేసినవారమైతిమి") వక్కాణించి చెప్పుచున్నదేమనగా తండ్రి పరిశుద్ధాత్మ ఒక్కరే! పరిశుద్ధాత్మ ఒక్కటే! మనమందరము ఒక్క శరీరములోనికి, ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి [దేవుని యొక్క మెస్సీయ శరీరములో బాప్తిస్మము పొందితిమి][127] యేసు నేనే పునరుత్థానమును, నేనే జీవమునైయున్నాను.[128] నేను గొఱ్ఱెల కొరకు ప్రాణము పెట్టుచున్నాను తిరిగి నా ప్రాణమును పొందెదను.[129] ఈ దేవాలయమును పడగొట్టి, దానిని మూడు దినములలో లేపుదునని యేసుప్రభు చెప్పుచున్నాడు.[130]

ఒకే ఒక ఆత్మగలదు. ఆ ఆత్మ పరిశుద్ధాత్మయని బైబిలు ఋజువుపరచుచున్నది. పరిశుద్ధాత్మ చెప్పు సంగతి యేమనగా ఎవరైతే ఆయనను అంగీకరించుదురో వారు తప్పక పరిశుద్ధాత్మను పొందుదురు. ఇంకను పొందకుండ ఉండి, పొందవలెనని ఆశ కలిగితే తప్పక వారికి అనుగ్రహింపబడును.[131] ఎందుచేతను? (పరిశుద్ధాత్మను పొందనివారి హృదయములలో యేసుప్రభువును మహిమపరచలేరు) పరిశుద్ధ గ్రంథమైన బైబిలు వక్కాణించి చెప్పుచున్నదేమనగా ఆ ఒకే పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడు. ఒకే ఒక దేవుడున్నాడు. ఆయనే తండ్రియైయున్నాడు.[132] తండ్రియైన దేవుడే పరిశుద్ధాత్మ[133] ఇంకను బైబిలు గ్రంథము ఏమి చెప్పుచున్నదనగా యేసుప్రభువు ఒక్కరే! ఆయనే పరిశుద్ధాత్మ ఒకే ఒక యేసుప్రభువు గలడు.[134] ఇప్పుడు మీరు గ్రహించునదేమనగా, ప్రభువైన యేసూ! నీవే దేవుని పరిశుద్ధుడవు.[135] సాక్ష్యమిచ్చువారు ముగ్గురు కలరు. ఆత్మ, నీళ్లు, రక్తము. ఈ మూడును ఏకమై యున్నారు. (తండ్రి కుమార పరిశుద్ధాత్మ)[136]

ఎట్టి విధము చేతనైనను పరిశుద్ధాత్మ వేరుగ నుండు శక్తి కాదు, యేసు ప్రభువు ఏమని చెప్పుచున్నారనగా, యెహోవా తండ్రి పరిశుద్ధాత్మను ఆదరణకర్తగా లోకమునకు నానామములో పంపెను. ఆయన మిమ్ములను నడువవలసిన మార్గములో నడచుటకు బోధకుడుగా నుండును.[137] ఇంకను ఆయన చెప్పినదేమనగా నేను వెళ్లని యెడల ఆదరణ కర్త మీయొద్దకు రాడు, నేను వెళ్లిన యెడల ఆయనను మీ యొద్దకు పంపుదును.[138] మిమ్ములను అనాథులుగ విడిచిపెట్టను. నేను మీ యొద్దకు వచ్చెదను, ఆదరణకర్త అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ, సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును. యోహాను 14 : 26.[139] నేను సత్యము చెప్పుచున్నాను. నేను వెళ్లి పోవుట మీకు ప్రయోజనకరము నేను వెళ్లని యెడల ఆదరణకర్త మీయొద్దకు రాడు. యోహాను 16 : 7.

ఎందుచేత శిష్యులకు తండ్రి కుమార పరిశుద్ధాత్మలో బాప్తిస్మము అనుగ్రహింప బడినదో మీకు తెలియునా? శిష్యులు వెళ్లి సమస్త జనులను శిష్యులుగా చేసి వారికి తండ్రి కుమార పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చి, నిజమైన దేవుడు ఎవరో గ్రహించి ఆయన ఆజ్ఞలను గైకొని తండ్రి కుమార పరిశుద్ధాత్మ ఏకనామములో ఒకే దేవుడున్నాడని గ్రహింపజేయుటకు యేసుప్రభువు శిష్యులకాజ్ఞాపించెను.[140] యోహాను 14 : 26, యోహాను 14 : 8-9 నిరూపించుట యేమనగా పరిశుద్ధాత్మ, యేసుప్రభువు కలిసి ఒక్కరే.[141] తండ్రియైన దేవుడు యేసుప్రభువు ఒక్కటే అయినపుడు, యేసుప్రభువు, పరిశుద్ధాత్మ ఒక్కటే మత్తయి 10 : 20, మార్కు 13 : 11. తండ్రి కుమార పరిశుద్ధాత్మ ఒక్కటే యని చెప్పుచున్నది.

బైబిలు నందున్న దానిని పరిశీలించుడి, "నాలో నున్న పరిశుద్ధాత్మ నా ఒక్కనిదే కాని ఎవరిదికాదు.[142] నా ప్రేమ నాలో నున్నది నా ఒక్కనిదే.[143] నా మహిమ నాదే గాని ఎవరిది గాదు.[144] ఇవి, చెప్పబోవు వానికి సూచించుచున్నవి. **"దేవుడు అన్య జనులకు రాజైయున్నాడు.. పరిశుద్ధ సింహాసనముపై కూర్చుండెను? మనమింక పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు** చనిపోయెను" యెహోవాను నేనే ఇదే నామము మరి ఎవరికిని నా మహిమను నేను ఇచ్చువాడను కాను "ఆయన అందరికన్న జ్ఞాని" సకల యుగములలో రాజైయుండి అక్షయుడను, అద్వితీయుడును, అదృశ్యుడు నగు దేవునికి యుగయుగముల యందు మహిమ కలుగును గాక. ఆమెన్"[145] ఆయన అదృశ్య లక్షణములు, నిత్య శక్తియు, దేవత్వమును జగదుత్పత్తి మొదలుకొని, ఆయన సృష్టించిన వస్తువులను, తెలిసికొనుటకు వారు ఉత్తరులైరి.[146] అద్వితీయుడగు దేవునికి రావలసిన స్తోత్రమును విగ్రహములకు రానియ్యను. నేనే దేవుడను నాకు రావలసిన మహిమ ఎవరికి చెందరాదు.[147] యోహాను ఈ విధముగా చెప్పుచున్నాడు. "పరలోకమందు ఒక సింహాసనము వేయబడియున్నది. ఆ సింహాసనము మీద ఒకడు ఆసీనుడైయున్నాడు. ఆయన దృష్టికి సూర్యకాంతి పద్మరాగములను పోలి మరకతము వలె ప్రకాశించుచున్నాడు.[148]

పెంతుకోస్తు పండుగ దినమున 120 మంది ఒక చోట చేరి ప్రార్థించుచుండగా గాలి వంటి ఒక ధ్వని అకస్మాత్తుగా వారిలో ఒక్కొక్కరిని ఆవరింపగా, అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై, ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలలో మాటలాడసాగిరి.[149] పేతురు, పరిశుద్ధాత్మను, తండ్రి దగ్గర నుండి కుమ్మరింపబడినవాడై, అని **యోవేలు 2:28** ప్రవచనము చెప్పసాగెను. ఆఖరి దినములలో నా ఆత్మను కుమ్మరించెదను, మీ కుమారులు మీ కుమార్తెలు ప్రవచించెదరు. పనివారిపై

**117.** కొలస్సీ 2:9-10; **118.** మత్తయి 4:23, మార్కు 2:5, 4:39, లూకా 8:35, యోహాను 2:19-21, 11, 43-44, 14:14; **119.** యోహాను 5:30; **120.** యోహాను 14:10; **121.** 1 తిమోతి 3:16; **122.** 2 దినవృత్తాంతము 2:6, కీర్త 139:3-11, యిర్మియా 23:23-24; **123.** యోహాను 1:12, 3:16, అపొ 15:8-9, 11, రోమా 1:17, 3:22,25, 4:5, **124.** మత్తయి 2:19; **125.** మత్తయి 1:20; **126.** ఎఫెస్సీ 4:4; **127.** 1 కొరింథి 12:13; **128.** యోహాను 11:25; **129.** యోహాను 10:17; **130.** యోహాను 2:19; **131.** యోహాను 7:39; **132.** 1 కొరింథి 8:6; **133.** యోహాను 4:24; **134.** యోహాను 6:68-69, 8:12, 9:35-37, 1 కొరింథి 8:6; **135.** 2 కొరింథి 3:17; **136.** 1 యోహాను 5:7; **137.** యోహాను 14:26; **138.** యోహాను 16:7; **139.** యోహాను 14:18; **140.** మత్తయి 28:19; **141.** యోహాను 10:30, 16:13-15; **142.** కీర్త 47:8; **143.** రోమా 5:8; **144.** యెషయా 42:8; **145.** 1 తిమోతి 1:17; **146.** రోమా 1:20; **147.** యెషయా 42:8; **148.** ప్రకటన 4:2; **149.** అపొ 2:4; 150. అపొ 2:17;

ముసలివారిపై సర్వజనులపై నా ఆత్మను కుమ్మరింతునన్నది నెరవేరుచున్నదని పేతురు బోధించెను.[150]

పౌలు ఈ విధముగా చెప్పసాగెను. తండ్రి యొద్ద నున్న ఆత్మ యేసుప్రభువు దగ్గర నున్న ఆత్మ, ఒకే ఆత్మ. ఆత్మ మీలో ప్రవేశించినప్పుడు మీరు శరీర సంబంధులు కారు. ఎందుకు?దేవుని ఆత్మ మీలో నివసించుచున్నది.[151] అప్పుడు మీరు దేవుని బిడ్డలు. ప్రభువు ఒక్కడే ఆయన అందరికి పైగానున్నవాడు, ఆయన అందరిలో వ్యాపించి, అందరిలోను ఉన్నాడు.[152] సిలువ వేయబడిన దేవుడు లేచి ఇప్పుడే మీ దగ్గర నిలువబడియున్నాడు. ఈ నామము వలననే మీకు రక్షణ కలుగును.[153]

సృష్టిలో యెహోవా తండ్రిగాను ఆత్మయందు అదృశ్యుడుగ నిరూపింపబడెను. ప్రజా విమోచనయందు కుమారుని గాను ఆత్మీయునిగాను, శరీరధారిగ నుండెను.[154] కుమారుని యందు పాపక్షమాపణ శక్తియు గలదు. (దేవత్వము యొుక్క సర్వ పరిపూర్ణత శరీరమున క్రీస్తునందు నివసించుచుండెను.[155] "నమ్మినవారిపై దేవుడు తన ఆత్మను కుమ్మరించెను'"[156] సత్యహృదయముగలవారు ఆత్మను పొందిరి.[157] (ఏది సత్యమైనదో, ఏవి మాన్యమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి న్యాయమైనవో ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో వానిపైననే ధ్యానముంచుడి. కీడుకు ప్రతిగా కీడు చేయరాదు. మీ చేతనైనంత మట్టుకు అందరితో సమాధానముగ నుండుడి).

ఒకే ఒక అద్వితీయుడు, నిత్య జీవము నిచ్చు, సాటిలేని ఆత్మగలవాడు, సృష్టికర్త. ప్రపంచము నేలు రాజులకు రాజు, మానవ రక్షకుడు. ఈయనకు ముందుగా ఏ దేవుడును లేడు. తరువాతను ఉండబోడు.[158] నా తరువాతను - నేనుగాక వేరొక రక్షకుడు లేడు. నేనే ప్రభువుల ప్రభువును.[159] మిమ్ములను రక్షించు దేవుడను నేనే! భూదిగంత నివాసులారా! నావైపు చూచి రక్షణ నొందుడి. దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు.[160] నేనే ఆల్ఫా!, ఓమెగా! ఆదియు అంతము, నేనే వర్తమాన, భూత, భవిష్యత్, కాలములో సర్వశక్తిమంతుడుగా నుండి కాపాడే దేవుడనని ప్రభువు చెప్పుచున్నాడు.[161] ఆరోజు, ఈ రోజు కూడ ఆ ప్రభువే ప్రభువు. ఆదినమున, ఈ దినమునను ఒకే ఒక దేవుడు ఆయనే యెహోవా తండ్రి[162] "ప్రతి వాని నాలుక తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతినామమునకు పై నామము ఆయనదే అని వాగ్దానము చేసెను.[163]

గనుక యేసు నామము వలననే రక్షణ కలుగును! ఆయనే లోక రక్షకుడు. మరి ఎవరి వలన రక్షణ కలుగదు. ఈ నామము వలననే మనము రక్షణ పొందగలము! పొందవలెను! ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామము వలన రక్షణ పొందలేము. రక్షణ లేని వానికి నిత్యజీవములేదు. ఆరని అగ్నిలో నుండవలసినదే!

## ప్రార్థన

" ఓ నా ప్రభువైన దేవా! ఈ బీదపాపి యందు దయయుంచి నా శరీరాత్మలను కరుణించమని ప్రార్థించుచున్నాను. నేను దేవుని కుమారుడైన యేసు ప్రభువును సంపూర్ణముగా నమ్ముచున్నాను. ఆయన నా పాపముల కొరకు సిలవ మరణము నొంది ఆయన ప్రశస్త రక్తమును చివరబొట్టు కూడా దాచుకొనకుండ చిందించినందుకు స్తోత్రము. ఆయన తిరిగి మూడవ దినమున మరణమును జయించి, పునరుత్థానుడై, పరలోకమునకెక్కి తండ్రి కుడి పార్శ్వమున కూర్చుండి, నా కొరకు విజ్ఞాపనము చేయుచున్నందుకు దేవునికి స్తోత్రము. ఓ నా యేసు ప్రభువా! నా హృదయములో మీరెల్లప్పుడు నుండమని నా హృదయద్వారమును విప్పుకొనుచున్నాను. మీరు ఆ కల్వరి సిలువపై చిందించిన రక్తముచే తెలిసి, తెలియక చేసిన నాభయంకర పాపములన్నియు కడిగి శుద్ధీకరించుమని వేడుకొంటున్నాను. నన్ను విడిచి తొలగిపోవద్దని మొరపెట్టుకొనుచున్నాను. మరియొకసారి నా పాపములను క్షమించి నా ఆత్మను కాపాడుమని బ్రతిమిలాడుకొనుచున్నాము. నీ వాక్యములో చెప్పబడునట్లు నన్ను ఎల్లప్పుడు నీలో చేర్చుకోమని బ్రతిమిలాడుకొనుచున్నాము. ప్రభువా నా ప్రార్థన మీరు ఆలకించియున్నారని, నా ప్రార్థనకు జవాబిచ్చి, నన్ను రక్షించి కాపాడుచున్నారని నేనెంతో ఆనందించి మీకు స్తుతులు చెల్లించుచున్నాను. మీరిచ్చిన ఆజ్ఞ చొప్పున నేను ఇక ఎన్నడును. పాపములో దిగక, మీ చిత్తానుసారముగ జీవించునట్లును, మీ సాక్షిగా నిలువబడునట్లు మీరనుగ్రహించిన పరిశుద్ధాత్మ ద్వారా మీలో ఎదుగునట్లు మీ కృపను దయచేయుమని మా రక్షకుడైన యేసయ్య పేరిట వేడుకొనుచున్నాను. 'ఆమెన్'.

టోనీ ఆలమో - ప్రపంచ పాస్టర్, హోలీ ఆలమో క్రిష్టియన్ చర్చి

పి. ఒ. బాక్స్ 398, ఆల్మా, అర్కన్‌సన్ 72921, (479) 782 - 7370 లేక ఫాక్స్‌కు (479) 782 - 7406

ఇన్‌టర్‌నెట్‌వెబ్ పేజ్ హెచ్‌టిటిపి://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.క్లిప్‌బోర్డు - కామ్/ఆలయో/

"పాస్టర్ ఆలయోగారు ఎన్నో విషయములను రచించినారు. మీ సహాయార్థం టెలిఫోన్ ప్రతివేళ పనిచేస్తుంది. ఆలయో గారి రచనలు ఉచితముగా పొందుటకు ఫోను ద్వారా లేక ?ాబు ద్వారా మాకు తెలియపరచండి. 333 పాత నిబంధన ప్రవచనములతో కూడిన 'మెస్సయా' అను పుస్తకమును ఉచితముగా మీకు పంపిస్తాము. పాస్టర్ ఆలయో గారి సందేశాలు క్యాసెట్లుగా కూ' అందుబాటులో ఉన్నవి.

మీ స్వభాషలోనికి తర్జుమా చేసి ముద్రించుకొనుటకు మిమ్మల్ని ప్రోత్సాహిస్తున్నాము. మీరు ముద్రించినప్పుడు ఈ క్రింది రిజిస్ట్రేషన్ మరియు కాపీరైట్ మరువక చేర్చండి.

© Copyright August, 1996 All rights reserved World Pastor Tony Alamo ® Registered August, 1996

ఈ కరపత్రిక చెరసాలలో నుండి రచింపబడినది. అపొస్తలుడైన పౌలు వలె పాస్టర్ ఆలయోగారు బందీగా ఉండుటను కూడా క్రీస్తులో ఆనందంగా భావిస్తున్నారు. ఈ కరపత్రిక రక్షణను గూర్చిన వార్త కాబట్టి పారవేయక ఇతరులకు అందించుట మంచిది.

151. రోమా 8:9; 152. ఎఫెస్సీ 4:24; 153. అపో 4:10-12, 15:11, 16:31, రోమా 10:9, ఎఫెస్సీ 4:4-6, 1 తిమోతి 3:16; 154. యోహాను 1:18, 4:24; 155. కొలస్సీ 1:13-15, 2:9; 156. అపో 2:4, 17, రోమా 8:9, ఎఫెస్సీ 4:6; 157. లూకా 8:15, అపో 6:3, రోమా 12:17, 2 కొరింథి 8:21, 13:7, ఫిలిప్పీ 4:8 1 పేతురు 2:12; 158. యెషయా 43:3, 10-12, మార్కు 12:32, రోమా 3:30, 1 కొరింథి 8:4; 159. యెషయా 43:10-11; 160. యెషయా 43:22; 161. ప్రకటన 1:8; 162. జెకర్య 14:9; 163. ఫిలిప్పీ 2:11; 164. అపో 4:12.